ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 17.12.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వార్షిక శీతాకాల విడిదిలో భాగంగా సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకున్నారు.
2. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొన్న ఐదుగురు శాసనసభ్యుల అనర్హత పిటిషన్లను శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ త్రోసిపుచ్చారు.
3. రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు ఈరోజుతో ముగిశాయి. ఈ నెల 22వ తేదీన కొత్త సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తారు.
4. పసుపు నాణ్యతను పెంచేందుకు సమిష్టి చర్యలు అవసరమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

రాష్ట్రపతి

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొద్దిసేపటి క్రితం హైదరాబాద్‌లోని హకీంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. వార్షిక దక్షిణ భారత పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి నుండి వచ్చిన రాష్ట్రపతి, సికింద్రాబాద్‌లోని బోలారంలో ఉన్న రాష్ట్రపతి నిలయానికి బయలుదేరి వెళ్లారు. ఈ నెల 22వ తేదీ వరకు , రాబోయే 6 రోజుల పాటు రాష్ట్రపతి కార్యాలయం రాష్ట్రపతి నిలయం నుండే పనిచేయనుంది. రాష్ట్రపతి ఎల్లుండి రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ప్రారంభించనున్నారు. ఈ నెల 20వ తేదీన గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీలు నిర్వహించే 'భారతదేశం శాశ్వత జ్ఞానం - శాంతి , ప్రగతికి మార్గాలు' అనే సదస్సులో పాల్గొననున్నారు.

తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ప్రోటోకాల్ మంత్రి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి హకీంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం పలికారు. సాయుధ దళాల ఉన్నతాధికారులతో పాటు పలువురు సీనియర్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎంఎస్ఎల్

**పోలింగ్ పూర్తి:**

తెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ ఈరోజు జరిగిన మూడో విడత పోలింగుతో ముగిసింది. మధ్యాహ్నం 2 గంటలకు మొదలైన ఓట్ల లెక్కింపు ఇంకా జరుగుతోంది. లెక్కింపు పూర్తైన చోట ఫలితాలు ఎప్పటికప్పుడు ప్రకటిస్తున్నారు. ఫలితాల ప్రకటన తర్వాత ఉపసర్పంచ్ ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. మూడు విడతల్లో పోలింగ్ ప్రక్రియ బ్యాలెట్ పద్ధతిలో జరిగింది. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 564 మండలాల్లో 12 వేల 728 పంచాయతీలు, 1 లక్షా 12 వేల 242 వార్డులకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. కాగా, పలు గ్రామాలు, వార్డుల్లో ఏకగ్రీవం కావడం, మరికొన్ని ప్రాంతాల్లో వివిధ కారణాలతో పోలింగ్ జరగలేదు. చివరగా తొలివిడతలో 3 వేల 834 పంచాయతీల సర్పంచులకు, 27 వేల 628 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరిగింది. రెండో విడతలో 3 వేల 911 పంచాయతీలకు , 29 వేల 917 వార్డులకు పోలింగ్ జరిగింది. అలాగే ఈరోజు మూడో విడత పోలింగ్ లో 3 వేల 752 గ్రామ పంచాయతీలు, 28 వేల 410 వార్డులకు ఎన్నికలు జరిగాయి.

GS

అపాయింట్ డే:

కొత్తగా ఎన్నికయిన సర్పంచుల అపాయింట్ డే ఈ నెల 22 గా నిర్ధారణ అయింది. రాష్ట్రవ్యాప్తంగా అదే రోజు పదవీ బాధ్యతలను కొత్త సర్పంచులు స్వీకరించనున్నారు. ఈ మేరకు పంచాయితీ రాజ్ శాఖ నిర్ణయించింది.

ముందుగా ఈ నెల  20 అనుకున్నప్పటికీ పలువురు ప్రజా ప్రతినిధుల  విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

-----MSL

డీజీపీ

రాష్ట్రంలో ఈ రోజు జరిగిన మూడవ విడత పోలింగ్ సరళిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి శివధర్ రెడ్డిలు ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ ద్వారా  రాష్ట్ర ఎన్నికల కమిషనర్  రాణి కుముదినితో పాటు పరిశీలించారు.

GS

దావోస్

స్విట్జర్లాండ్‌లోని దావోస్   వేదికగా 2026 జనవరిలో జరగనున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొంటారు. భారత్ నుంచి 8 మంది ప్రముఖులు ఈ సదస్సుకు హాజరు కానున్నారు. అలాగే   ,  ఈ సదస్సుకు దాదాపు 60 దేశాల ప్రభుత్వాధినేతలు ,  130 దేశాలకు చెందిన మూడు వేల మందికి పైగా ప్రపంచ నేతలు, కంపెనీల ప్రతినిధులు హాజరు కానున్నారు.

డెస్క్

టెట్

రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్షలు వచ్చేనెల 3 నుంచి 20వ తేదీ మధ్య తొమ్మిది రోజుల పాటు జరగనున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ పూర్తిస్థాయి షెడ్యూల్‌ను నిన్న విడుదల చేసింది. జనవరి 3, 4, 5, 6, 8, 9, 11, 19, 20 తేదీల్లో పరీక్షలు ఉంటాయి. ఉదయం 9 నుంచి పదకొండున్నర గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి నాలుగున్నర గంటల వరకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తారు. పేపర్- 1, 2లకు కలిపి మొత్తం 2లక్షల పైచిలుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి అభ్యర్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

డెస్క్

ములుగు

ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యర్యంలో వయో వృద్ధుల న్యాయ సహాయ కేంద్రా న్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి S.V.P.సూర్య చంద్ర కళ ప్రారంభించారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ .. వయో వృద్ధుల సంక్షేమ చట్టం గురించి వివరించారు.

BIYE – జడ్జి ములుగు

PTC Mulugu

ఫిరాయింపులు కాదు:

పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారనటానికి ఐదుగురు శాసన సభ్యులపై ఎలాంటి ఆధారాలు లేవని  తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అనర్హత పిటిషన్లను త్రోసిపుచ్చారు.   BRS  తరఫున ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన కొందరు సభ్యులు కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయింపు చర్యలకు పాల్పడ్డారనీ, వారిని అనర్హులుగా ప్రకటించాలనీ  BRS పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెల్సిందే. ఈ పిటిషన్లను విచారించిన స్పీకర్  .. ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి ఫిరాయించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని  , అందువల్ల వారి ని అనర్హులుగా ప్రకటించటం సాధ్యం కాదని చెప్పారు. శాసనసభ్యులు అరికెపూడి గాంధీ,  బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ,  తెల్లం వెంకటరావు ,  గూడెం మహిపాల్ రెడ్డి  , ప్రకాశ్‌గౌడ్ పై వచ్చిన అనర్హత  పిటిషన్లను స్పీకరు త్రోసిపుచ్చారు. కాగా మరో అయిదుగురు.... కడియం శ్రీహరి  ,  దానం నాగేందర్ ,  డాక్టర్ సంజయ్ ,  కాలె యాదయ్య,  పోచారం శ్రీనివాసరెడ్డి  లపై దాఖలయిన పిటిషన్లపై స్పీకర్ తన నిర్ణయాన్ని ఇంకా వెలువరించాల్సి  ఉంది. ---MSL

BRS:

రాష్ట్రంలో ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం రాజ్యాంగ సంస్థలను దిగజార్చిందని BRS సీనియర్ నాయకుడు టి హరీష్ రావు అన్నారు. ఫిరాయింపు పిటిషన్లను స్పీకరు కొట్టివేయటంపై స్పందిస్తూ , ఇది ప్రజాస్వామ్య సూత్రాలను దెబ్బతీసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘునకు పాల్పడిందని ఆరోపించారు. ఆపార్టీ "సేవ్ ది కానిస్టిట్యూషన్ " నినాదం, అసలు స్వరూపం ఈ తీర్పుతో బహిర్గతమైందని అన్నారు.

----MSL.

పసుపు

దేశంలో పండే పసుపును ప్రపంచ మార్కెట్లలో పోటీ పడే స్థాయికి తీసుకెళ్లేందుకు సమిష్టి చర్యలు అవసరమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. హైదరాబాద్‌లో ఈ రోజు CII తెలంగాణ , జాతీయ పసుపు మండలి సంయుక్తంగా నిర్వహించిన టర్మరిక్ వాల్యు చైన్ సమ్మిట్ – 2025 లో పాల్గొన్న మంత్రి.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన Telangana Rising Global Summit లో Agri Vision 2047 ను ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు.

PN

సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో ఈ విద్యాసంవత్సరం ఏర్పాటు చేసిన          అడ్వాన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏటీసీలో 6 కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. 172 మంది విద్యార్థులు వివిధ కోర్సుల్లో చేరారని ఏటీసీ ఇంఛార్జి ప్రిన్సిపల్ మణికంఠ చెప్పారు.

BITE – ప్రిన్సిపల్ మణికంఠ

పీటీసీ, సంగారెడ్డి